# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 18 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5





## శ్రీరామ మహా పట్టాభిషేకానికి గవర్నర్ రాక



**భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి**

నేడు జరగనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విచ్చేయునందున విధులు కేటాయించిన అధికారులు ఉదయం 6 గంటలకే కేటాయించిన విధులకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గవర్నర్ పర్యటనపై బుధవారం ఐటీసీ విశ్రాంతి భవనంలో రెవెన్యూ, డిఆర్డిఎ, జడ్పి, పంచాయతీ రాజ్

మిగతా 2 లో..



## కమనీయం... రమణీయం

# సీతారాముల కల్యాణం

**కనులారా వీక్షించి తరించిపోయిన భక్తజనం**

**12 గంటలకు సీతమ్మ మెడలో మూడు ముళ్ళు**

**సీతమ్మకు సారె అందించిన సీఎస్ శాంతి కుమారి**

**నేడు వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేకం**



భద్రాచల శ్రీ సీతారామ చంద్ర మూర్తుల కల్యాణాన్ని నయనానందకరంగా వీక్షించి తరించిపోయారు భక్తజనం. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఆధ్యాంతం మంగళ వాయిద్యాలతో మిథిలా ప్రాంగణం పులకించి పోయింది. శ్రీ సీతారాముల కల్యాణం వీక్షణం అశ్వమేధ యాగంతో సమానం అని వేదాలు చెబుతున్నాయి. అందుకే మండుటెండలను సైతం లెక్క చేయకుండా దేశ, విదేశాల నుంచి భక్తులు ఈ వేడుకను కనులారా తిలకించేందుకు భద్రాచలం వచ్చారు.

■ భద్రాచలం, ప్రజాజ్యోతి


2 లో



## కమనీయం.. రమణీయం..

# సీతారాముల కల్యాణం










**భద్రాచలం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎస్ శాంతికుమారి, ప్రిన్సిపుల్ సెక్రటరీ శైలజా రామయ్యర్లు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. చిన్న జీయర్ స్వామి, శృంగేరీ శారదాపీఠం, భక్తరామదాసు వారసులు, టీటీడీ తరుపున సీతారాములకు మర్యాదలు అందాయి. రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖలతో పాటు జస్టిస్ హరనాథ్, జస్టిస్ సుమంతి, ఐటీడీఏ పీవో ప్రతీక్జైన్ కూడా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఉదయం గర్భగుడిలో ధృవమూర్తులకు కల్యాణం జరిగింది. అనంతరం స్వామిని కోలాటాలు, రామభక్తుల రామనామస్మరణలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ మిథిలా స్టేడియానికి తీసుకొచ్చారు. ముందుగా మండపంను శుద్ధి చేశారు. తర్వాత రజిత సింహాసనంపై సీతారాములను ఉంచి కల్యాణ క్రతువును ప్రారంభించారు. రామదాసు చేయించిన ఆభరణాలను అలంకరించారు. భక్తకోటిని చూసి కల్యాణ సీతారాములు మురిసిపోయారు. అభిజిత్ లగ్నంలో జీలకర్ర బెల్లం వేడుక జరిగింది. భక్తుల జయ జయ ధ్వానాలు, రామనామ స్మరణల మధ్య తలంబ్రాల వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల అనంతరం తిరుగు ప్రయాణంలో భక్తులు బస్సుల్లో కల్యాణతలంబ్రాలు తీసుకున్నారు. దారిపొడవునా తలంబ్రాల కౌంటర్లు ఏర్పాటు చేసి భక్తులకు తలంబ్రాలను ఉచితంగా దేవస్థానం పంపిణీ చేసింది. భక్తులకు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతో పాటు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ప్యాకెట్లను అందజేశారు. దేవస్థానంతో పాటు పలు స్వచ్ఛంధ సంస్థలు ఉచితంగా అన్నదానం చేసి భక్తుల మన్ననలు పొందాయి. కల్యాణాన్ని ఎండోమెంట్ కమిషనర్ హన్మంతరావు, కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్రాజ్, పలువురు జడ్జిలు వీక్షించారు. కాగా గురువారం మిథిలాస్టేడియంలో జరిగే మహాపట్టాభిషేకం మహోత్సవంలో గవర్నర్ రాధాకృష్ణన్ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.









## శ్రీరామ మహా పట్టాభిషేకానికి గవర్నర్ రాక

(మొదటి పేజీ తరువాయి)

తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ వేడుకలకు విధులు కేటాయించిన సెక్టార్ల అధికారులు సకాలంలో సెక్టార్లకు చేరుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారని, మహా పట్టాభిషేకం కార్యక్రమాలకు కూడా స్ఫూర్తితో ఉదయం 6 గంటలకు సెక్టార్లకు చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆమె పేర్కొన్నారు. గవర్నర్ టైం టు టైం షెడ్యూల్ ఫాలో కావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యాచందన, జడ్పి సీఈవో ప్రసూన రాణి, డిపిఓ చంద్రమౌళి, ఆర్డిఓలు దామోదర్ రావు, మధు, ఎస్డీసి సుమ తదితరులు పాల్గొన్నారు.




# మౌలా చాన్ దర్గాలో సీతారామ కళ్యాణ వేడుకలు

**ఇల్లందు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**

ఇల్లందు సమీపంలోని సత్యనారాయణ పురం హాజరత్ ఖాసిమ్ మౌలా చాన్ దర్గాలో ఏ కార్యక్రమం జరిగిన కులమతాలకు అతీతంగా భక్తులు హాజరవుతుంటారు. ముఖ్యంగా దర్గా ఉర్సు ఉత్సవాలు ఇల్లందులో జరిగే విదంగా ఎక్కడ చేయరనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. హాజరత్ ఖాసిమ్ మౌలా ఛాన్ దర్గాలో బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని హిందూ, ముస్లింలు కలిసి మతసామరస్యాన్ని చాటుకుంటున్నారు. ప్రతి సంవత్సరం దర్గాలో సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలను సైతం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా సీతారాముల కళ్యాణం మరింత కనులు పండగగా నిర్వహించారు. హనుమా సమేత సీతారాముల విగ్రహాలతో శ్రీరామ నవమిని నిర్వహించారు. దర్గా పూజారి లక్ష్మీనారాయణ, పుట్ట శ్రీనివాస్, సింధు మెడికల్స్ శ్రీనివాస్, పులిగళ్ల మాధవరావు, దర్గా కమిటీ ప్రతినిధులు, పలువురు ముస్లిం కుటుంబాలు సమేతంగా హాజరై సీతారాములకు ప్రత్యేకంగా పూజలు చేశారు.





# శ్రీరామ నవమి వేడుకల్లో మడత

## – ప్రతిచోట గుడి అభివృద్ధికి ఆర్థిక సహాయం







**ఇల్లందు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**

సర్వ మతాల పండుగలకు వెళుతూ, తనకు తోచిన ఆర్థిక సాయం అందజేస్తూ అందరి బంధువుగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. బుధవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మడత వెంకట్ గౌడ్ పట్టణంలోని పలు ఆలయాల్లో దేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఆలయం, మండపాల వద్ద రూ. 5 నుండి రూ. 10 వేలు గుడి అభివృద్ధికి ఉడతా భక్తిగా తన వంతుగా ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో గుడికి వచ్చి చూసి పోయే నాయకులు ఉన్నారే తప్పా ఆలోచించి ఆర్థిక సాయం చేసేవారు కరువయ్యారని చెప్పొచ్చు. వినాయక చవితి, దసరా వేడుకలకు కేరాఫ్ అడ్రస్ గా ఇల్లందు పేరును రాష్ట్ర స్థాయిలో మారు మ్రోగించిన ఘనత కేవలం మడత వెంకట్ గౌడ్ కు మాత్రమే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రంజాన్, క్రిస్మస్ పర్వదినాల్లో పేదలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఇదే కాక తన వద్దకు సమస్యతో వచ్చిన నిరుపేదలకు అండగా ఉంటూ నేనున్నానని భరోసా, ధైర్యం ఇస్తున్నారు. ధనం కంటే మానవత్వం గొప్పదని నిరూపిస్తున్నారు మడత వెంకట్ గౌడ్. ప్రజలలో మమేకమవుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయనకు నిత్యం దినచర్యగా మారింది. పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ చేస్తూ వారి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. అదేవిధంగా శ్రీరామనవమి సందర్భంగా పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మడత అభిమానులు, బందుమిత్రులు పాల్గొన్నారు.

# ముస్లింల ఆధ్వర్యంలో పానకం, మజ్జిగ పంపిణీ

**కొత్తగూడెం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**

వినాయక గుడి ప్రాంతంలో ఉర్దూఘర్ ఎదురుగా శ్రీరామనవమి సందర్భంగా ముస్లింల ఆధ్వర్యంలో రామభక్తులకు పానకం, మజ్జిగ తదితర ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ మొహమ్మద్ రియాజ్, జిల్లా ప్రెసిడెంట్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో ఉన్న ప్రజలందరూ కూడా భిన్నత్వంలో ఏకత్వం లా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ కులమతాలకు అతీతంగా శ్రీరామనవమి భక్తులకు ఎలాంటి అసౌకర్యం రాకూడదని, అందరు కలిసి కట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధిక్ ఖాన్, యాసీన్, ముజాహిద్, ముజ్జు, ఖాదర్ లు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి**

శ్రీరామనవమి సందర్భంగా బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో , నాగినేని ప్రోలు రెడ్డి పాలెం గ్రామంలోని కొలువై యున్న శ్రీసీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు గావించి ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక మురళీకృష్ణమాచార్యులు, వేద పండితులు ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు . కళ్యాణ అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000 మంది పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి గ్రామ పురవీధులలో ఉత్సవ మూర్తులను ఘనంగా ఊరేగించారు. మహిళలు కోలాట నృత్యాలు అల్లరించాయి.

# శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పులిహోర, బెల్లం పానకం పంపిణీ



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి**

శ్రీరామ నవమి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాని తిలకించి భద్రాచలం నుండి తిరిగి వెళ్లే భక్తులకు శ్రీకృష్ణ సేవా సమితి సారపాక యాదవ సంఘం ఆధ్వర్యంలో సారపాక సెంటర్లో ఆర్చి దగ్గర వంద కేజీల పులిహోర 500 లీటర్ల బెల్లం పానకం శ్రీరామ భక్తులకు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గల్లా నాగభూషయ్య గల్లా సైదేశ్వర రావు పిల్లి శ్రీనివాసరావు పిడుగు కొండలరావు పెరుగు నాగేశ్వరరావు బొడ్డు నాగరాజు ఎం ఎం వి రామయ్య బండారి సత్యనారాయణ కే కృష్ణార్జునరావ్ రవికుమార్ గంగినేని అంజి పోల్లేడు పాండురంగారావు పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు బెల్లంకొండ వాసు సందర్శించడం జరిగింది.

# బెల్లం పానకం పంపిణీ



**మణుగూరు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి**

సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ కోదండరామ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు శ్రీరామ భక్తులకు మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం తరఫున బెల్లం పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ వలసాల వెంకట రామారావు, మాదాసు సాయిబాబా, లక్ష్మీ శెట్టి ప్రసాద్, ఏనుగుల శ్రీనివాస్, బడే రామ్మోహన్, దాచేపల్లి శ్రీనివాస్, లక్ష్మీ శెట్టి భద్రం, మాదాసు అరవిందు కుమార్,నాగేశ్వరరావు, పోట్ల ముత్తయ్య, పులి శెట్టి బాబు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కొమర బోయిన వెంకట సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు జక్కం రంజిత్, కొమరబోయిన సంతోష్, పోట్ల శేఖర్, వనం గోపికృష్ణ, పినపాక నియోజకవర్గం యూత్ కన్వీనర్ కాట్రగడ్డ సురేందర్ పటేల్, నర్రా రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం





**టేకులపల్లి, ఏప్రిల్ 17,ప్రజాజ్యోతి:**

మండలంలోని వాడవాడలా వేద మంత్రో చరణలు, మంగళ వాయిద్యాల నడుమ బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ రాములోరి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో సీతారాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. మండలంలోని టేకులపల్లి, గోలియాతండా పంచాయతీ గల శ్రీ కోదండ రామాలయంలో అజయ్ సాయిచక్రి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం విజయవంతం చేసి, అనంతరం శ్రీ కోదండ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో బెల్లం పానకం పంపిణీ చేస్తూ, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు అధిక భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు. కాగా కోయగూడెంలో సీతారాముల కళ్యాణంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఉమా దంపతులు పీటలపై కూర్చుని అంగరంగ వైభవంగా జరిపించారు. అలాగే మొక్కంపాడు తండ గ్రామంలో శ్రీ సీతరాముల కళ్యాణం వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. అనంతరం మొక్కం పాడు హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ అన్ని గ్రామాలలో సీతరాములవారి విగ్రహాలతో పురవీధులలో ఊరేగింపు చేశారు.

# శ్రీరామనవమి సందర్భంగా శ్రీకృష్ణ పాండవుల ఆలయం వద్ద భారీ అన్నదానం

- గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం
- భద్రాద్రి లో జరిగిన కళ్యాణం కన్నుల పండగ వీక్షించిన జనం



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి**

బూర్గంపాడు మండల కేంద్రంలోని గౌతమి పురం కాలనీ శ్రీకృష్ణ పాండవుల ఆలయం వద్ద శ్రీరామ నవమి వేడుకలను భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని శ్రీకృష్ణ పాండవుల ఆలయం వద్ద భద్రాద్రి లో జరిగే కళ్యాణ వేడుక వేద మంత్రో చ్చరణల మధ్య కన్నులపండువగా రాములోరి కళ్యాణం భక్తులందరూ వీక్షించారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలనువిద్యుత్కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామ చంద్రున్ని పటం ఏర్పాటు చేసి ఉదయం నుంచి స్త్రీలు ,పిల్లలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భద్రాద్రిలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా జరిగిన అనంతరం గ్రామ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు భక్తులు యువత గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆనందంగా గడిపారు..

# కనుల పండుగలా... రాములోరి కళ్యాణం

- రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు







**అశ్వారావుపేట, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**

నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీరామనవమి సందర్భంగా రామాలయాలతో పాటు గ్రామ,గ్రామనా వాడవాడలా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ఆద్యంతం కన్నులపండువగా జరిగింది. అశ్వారావుపేటలో శ్రీ కోదండ రామాలయం, కన్యకపరమేశ్వరి ఆలయం, జంగారెడ్డిగూడెం రోడ్ లోని శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో, అత్యంత భక్తిశ్రద్ధలతో కనుల పండుగల నిర్వహించారు. జ్ఞానసాయిబాబా మందిరం వద్ద జరిగిన నవమి వేడుకలలో అర్చకులు సుబ్బయ్యశాస్త్రి మాట్లాడుతూ రామాయణాన్ని మన జీవనానికి అలవర్చుకుంటే ఆద్యంతం జీవనం సుఖమయం అవుతుందని, సకల గుణాలకు శ్రీరాముడు ఆద్యుడని కొనియాడారు. మానవత్వంలోనే దైవత్వాన్ని చూపిన శ్రీ మహావిష్ణువే శ్రీరాముడన్నారు. ధర్మానికి ప్రతీక రాముడని పృధ్వికి ప్రతీక సీతాదేవి అని వారి కళ్యాణం కమనీయంగా జరుపుకున్న ప్రతి భక్తులకు సకల శుభాలు కలుగుతాయన్నారు. రాములోరి కళ్యాణానికి భక్తులు భారీగా తరలి వచ్చారు అనంతరం శ్రీ షిర్డీసాయి సేవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షిర్డీసాయి సేవ సమితి అధ్యక్షులు పంబి హరిబాబు, మంగదొడ్డి మురళీకృష్ణ, ముళ్లపూడి సూరిబాబు, కేతా ధనరాజు, కొనేరు మురళీకృష్ణ, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, తిరుమలశెట్టి అప్పారావు, ఎస్.సురేంద్ర పృధ్వి, సాయి, గౌరీ, విమలశ్రీదేవి, రమాదేవి, రాజేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# రిటర్నింగ్ వాల్ ను పరిశీలించిన తెలంగాణ స్టేట్ చీఫ్ ఇంజనీర్

**ములకలపల్లి, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తాళ్లపాయ గ్రామంలోని పాములేరు వాగుపై నిర్మించిన రిటర్నింగ్ వాల్ ను బుధవారం ఆర్ అండ్ బి శాఖ తెలంగాణ స్టేట్ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ పరిశీలించారు. పాములేరు వాగు ఉధృతికి తాళ్ళపాయి వద్ద ఆర్ అండ్ బి రహదారి కోతకు గురౌతున్నాడడంతో గత ప్రభుత్వం వాగు పై రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు సుమారు కోటి ఎనభై లక్షల నిధులు మంజూరు చేసింది. ప్రణాళికలో లోపం, ప్రమాణాలు పాటించకపోవడంతో వాల్ నిర్మాణం పూర్తయిన మూడు నెలలకే వరద ఉధృతికి కొట్టుకుపోయింది. ఈ విషయమై బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ ఎస్ సి శ్యామ్ ప్రసాద్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులు జరుతున్నప్పుడు విధుల్లో ఉన్న ఏ ఈ, డి ఈ లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాల్ నిర్మాణం తక్కువ లోతులో మందం తక్కువగా వాల్ నిర్మించడం వలనే నిర్మాణం కొట్టుకుపోయింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయమై శాఖ పరమైన విచారణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఈ ఈ వెంకటేశ్వరరావు, డిఇ శ్రీనివాసరావు, ఏఈ లకాన్ నాయక్ లు ఉన్నారు.

# గద్దల రమేష్ కు ఈనెల 20న సన్మానం

**పాల్వంచ, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి**



మండల పరిధిలోని దంతేలబోర కు చెందిన మాజీ సర్పంచ్ గద్దల రమేష్ భద్రాద్రి జిల్లా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 20న పాల్వంచ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వజ్ర ఇన్ హొటల్ లో ఘన సన్మానానికి ఆ సంఘ నేతలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి నేతృత్వంలో రమేష్ కు ఈ నెల20న శనివారం ఉదయం 11.00 గంటలకు వజ్ర హొటల్లో ఘన సన్మానం ఏర్పాటు చేసినట్లు సంఘ జేఏసీ రాష్ట్ర కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది భద్రాద్రి జిల్లా జేఏసీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పండుగలు దోహదం

**- ఐక్యంగా ఉత్సవాలు జరుపుకొని మతసామరస్యాన్ని చాటుదాం**

**- శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని**

**పాల్వంచ, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**





భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుకొని వాటిని భావితరాలను అందించేందుకు ప్రతీ ఏటా జరుపుకునే పండుగలు, ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరామనవమ పర్వదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణం, లక్ష్మి దేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలోని రామాటాకీస్ ఏరియా, రుద్రంపూర్, గౌతంపుర్, రామాంజనేయకాలనీ, ఎంజిరోడ్, పంజాబ్ గడ్డ, రామవరం గాంధీ కాలనీ, నాగయ్యగడ్డ, సర్వారం, చుంచుపల్లి తదితర బస్తీలు, గ్రామాల్లో బుధవారం జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా పండుగలన్ని కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కులమతాలు, ఆచార వ్యవహారాలు వేరైనా గమ్యం ఒక్కటేనని, ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రజాస్వామ్య, లౌకిక భారత దేశంలో ఒకరినొకరు గౌరవించుకుంటూ తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులు, సంస్థల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను కూనంనేని ప్రారంభించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి.మల్లికార్జున్‌రావు, జి.వీరస్వామి, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఆర్ఎంపీ వైద్యులు




**బూర్గంపహాడ్ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బూర్గంపాడు మండల గ్రామీణ వైద్యులు భక్తులకు తమ వంతు సేవ చేయాలనే సంకల్పంతో సారపాక గ్రామంలోని బూర్గంపాడు రోడ్డులో షామియానాను ఏర్పాటు చేసి భక్తులకు పులిహోర ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు పానకం మంచినీరు ప్యాకెట్లు అందజేశారు వచ్చి పోయే భక్తులకు వాహనాలలో వెళ్లే వారికి వాహనాలు ఆపి కూడా పులిహోర పానకం మంచినీరు మజ్జిగ అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులు కే కృష్ణ విష్ణువర్ధన్ ఇల్లంగి లాలయ్య లింగయ్య రాజు మల్లేశ్వరరావు రవి కృష్ణయ్య దాసు చారి ముజాఫర్ ప్రసాద్ విజయ్ రాజేష్ సాజల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు ముందుకు వస్తామని తెలియజేశారు.

# ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు రూరల్, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి**




సింగరేణి వ్యాప్తంగా ఓసి గనులలో పనిచేస్తున్న ఈ పీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ "పా" ఎన్ వి కే శ్రీనివాస్, జి ఎం పర్సనల్ బి హనుమంతరావుకు బుధవారం వినతి పత్రాలు అందజేశారు. సందర్భంగా ఆపరేటర్స్ నాయకులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ఈపి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యకు సంబంధించి గత రెండున్నర ఏళ్ల క్రితం కేంద్ర కార్మిక శాఖ అధికారుల మధ్యవర్తిత్వంలో హైదరాబాదులో సింగరేణి యాజమాన్యానికి ఆరు కార్మిక సంఘాలకు కుదిరిన వ్రాతపూర్వక ఒప్పంద నేటికీ అమలు కానీ కారణంగా అనారోగ్య కారణంగా ఆపరేటర్లుగా భారీ యంత్రాలు నడపటానికి అర్హులు కానీ ఆపరేటర్లకు (మెడికల్ అన్ ఫిట్) వారి డిసిగ్నేషన్ మారకుండా న్యాయం చేసే విధంగా ఒక కమిటీని వేసి త్వరగతిన సమస్య పరిష్కరిస్తామని ఆ ఒప్పందపు సారాంశం నేటికీ కమిటీ వేయని కారణంగా అనేకమంది ఆపరేటర్లు డి ప్రమోట్ జనరల్ మజ్దుర్లుగా పని చేయాల్సిన ప్రత్యేక పరిస్థితి ఉందని దయచేసి ఉత్పత్తి ఉత్పాదికతలో ప్రధాన భూమిక పోషించే ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించాలని కోరారు. ఈపి ఆపరేటర్ల కు న్యాయం చేసే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నాం అన్నారు. అలాగే కొత్తగూడెం రీజియన్ స్థాయిలో "బి" గ్రేడ్ గ్రేట్ టెస్ట్ లో క్వాలిఫైడ్ అయి అర్హులైన ఆపరేటర్లు ఐదుగురికి బ్యాడ్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలి, కొత్తగూడెం రీజియన్ స్థాయితోపాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న రెండేళ్ల సర్వీసు పూర్తిచేసిన "సి" గ్రేడ్ ఆపరేటర్లకు అందరికీ సత్వరమే గ్రేట్ టెస్టులు నిర్వహించి"సి" గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలి, కొత్తగూడెం రీజియన్ స్థాయిలో వివిధ ఓసీలలో పనిచేస్తున్న ఆపరేటర్లకు సంబంధించి ఇటీవల మణుగూరులో నిర్వహించిన బి గ్రేడ్ మరియు ఏ గ్రేడ్ క్వాలిఫైడ్ అయినా అర్హులకు ప్రమోషన్స్ ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలి, కొత్తగూడెం రీజియన్ నుండి గోదావరిఖని టీటీసీకి శిక్షణ తరగతులకు హాజరయ్యే ఆపరేటర్లకు రాను బోను ఓడి ఇవ్వాలి, ఇన్సెంటివ్ పునః సమీక్షించాలి ,ప్లే డే, పీ హెచ్ డీ లపై మైనస్ ఒన్ ఆంక్షలు ఎత్తివేయాలి ,ఓసి గనులలో అవసరమైన డోజర్స్, గ్రేడర్లు వాటర్ స్ప్రింక్లర్లు మరియు ఇతర భారీ యంత్రాలు చెల్లించిన సొమ్ముకు తగ్గ పనిచేసే నాణ్యమైన యంత్రాలు కొనాలి, డంపర్ వాటిని నడిపే ఆపరేటర్లకు కుదుపులు తక్కువగా ఉండే రేడియల్ టైర్లనే కొనుగోలు చేయాలి, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన సందర్భంగా సింగరేణి ఉద్యోగులందరికీ ఒక జ్ఞాపిక బహుకరించాలి స్వీట్స్ అందజేయాలి. పై సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, సీరా శ్రీనివాస్, రాజశేఖర్, ఎండి యాకుబ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసీ మహాసభను విజయవంతం చేయండి



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి**

ఈ నెల 21న గోదావరి గనిలో జరుగు ఐఎన్టియుసి మహాసభను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు ప్రకటనలో తెలిపారు. బుధవారం పీవీ కాలనీ ఐఎన్టీయుసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఐఎన్టియుసి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఉపాధ్యక్షులు జాన్, నాయకులు రాయలింగు, బ్రాంచి కార్యదర్శి మస్తాన్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరాజు, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ సంతోష్ చరణ్ , పిట్ సెక్రటరీలు చేతన్, పెద్దనాగయ్య రాము, రామకృష్ణ, వర్మ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సుధాకర్, అంథోటి మార్కు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.